
# 19 నుంచి పెప్స్‌కాన్ జాతీయ ప్రదర్శన, సదస్సు

**లబ్బీపేట(విజయవాడ సిటీ) న్యూస్‌టుడే :** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని తక్కువ వ్యయం, కాలంలో నిర్మాణాలు చేపట్టాలని రాష్ట్ర టౌన్‌ప్లానింగ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీటీఐడీసీఓ)వైస్ ఛైర్మన్ వి.రామ్‌నాథ్ అన్నారు. ఈ నెల 19, 20, 21 తేదీల్లో ప్రీ ఇంజినీర్డ్ స్ట్రక్చర్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల్లో నిర్వహించే 'పెప్స్‌కాన్- 2018' జాతీయ సదస్సు, ప్రదర్శనకు సంబంధించిన గోడపత్రిను బృందావన కాలనీలో సొసైటీ కార్యాలయంలో బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామ్‌నాథ్ మాట్లాడుతూ నగరాల్లో నివసించే వారి సంఖ్య క్రమేపీ పెరుగుతుందని, వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నివాసాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తుందని చెప్పారు. ప్రీ ఇంజినీర్డ్ స్ట్రక్చర్స్ సొసైటీ ఆఫ్ ఇండియా కార్యదర్శి సీప ప్రసాద్ మాట్లాడుతూ ప్రీ ఇంజినీరింగ్, ప్రీ కాస్ట్ నిర్మాణం, ఇతర నిర్మాణాల వివరాలపై అవగాహన సదస్సుతో పాటు నిర్మాణరంగానికి సంబంధించిన 40 స్టాల్స్ ప్రదర్శనలో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల డీన్ బి.పాండురంగారావు, ఇన్వెంటా మేనేజింగ్ డైరెక్టర్ చెరుకూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




**గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఏపీటీఐడీసీఓ వైస్ ఛైర్మన్ వి.రామ్‌నాథ్, ప్రసాద్, బి.పాండురంగారావు తదితరులు**